# క్రైస్తవ సంస్థలు Vs యషువ మెస్సీయ సమాజము

యషువ మెస్సీయ భూలోకానికి వచ్చింది సంస్థలు/డినామినేషన్లు/గ్రూపులు స్థాపించడానికి కాదు. ఆయన శిష్యులెవరూ మతశాఖలను స్థాపించలేదు. పైగా వాటిని ఖండించారు. (1కొరింథీ 1:11,12, 3:4,5) వారెవరూ కూలికి జీతగాళ్ళవలె బోధ చెయ్యలేదు. వాళ్ళెవరూ కూలి/కిరాయి/జీతం యిచ్చి బోధకులను పోషించలేదు. మెస్సీయను పోలి జీవించి వారి పరిచర్యను కొనసాగించినారు.

సంస్థలు/డినామినేషన్లు/గ్రూపులు/మిషనులు మొ॥నవి అన్నీ మానవ కల్పితములు. సత్యమును బోధించలేని అబద్ధబోధకులకు సంస్థలు జీవం పోస్తూ వారి పొట్టపోషణకు కూలి/కిరాయి/జీతం యిస్తూ వారిని సంస్థలలో పెట్టుకుంటారు. అందుకే వారు వారికివ్వబడిన కూలిని/కిరాయిని బట్టి బోధచేస్తూ ఉంటారు (మత్తయి 28:15, న్యాయాధి 17:10, 18:4, 1రాజులు 12:31, మార్కు 14:11) సంస్థలు వాక్యాన్ని అడ్డుపెట్టుకుని వాళ్ళ తప్పుడు సిద్ధాంతములను బోధిస్తూ ప్రజలను మోసగిస్తూ ఉంటాయి. సంస్థలు సత్యమునకు విరోధమైనవి/వ్యతిరేకమైనవి. సత్యసంబంధులను బాధించునవి, సత్యమును ఖూనీచేయునవి వాక్యంలో చూద్దాం!

**1. యరోబాము సంస్థ :-** (1రాజులు 12:26-31) ప్రజలు యెరూషలేం ఆలయమునకు వెళ్ళి సత్యమును తెల్సుకోకుండా ఉండేందుకు ఈ సంస్థానాధిపతియైన యరోబాము బేతేలునందును, దానునందును రెండు నకిలీ ఆలయములను కట్టించి, పనికిమాలిన వారినందరినీ యాజకులనుగా చేసి: నిజయాజకులైన లేవీయులను, యావె ఆత్మతో నింపబడి వచ్చిన యవ్వన ప్రవక్తను త్రోసివేసిన ఘనుడు. చివరకు యావె ఉగ్రతకు గురైనాడు. ఇతని ఇసుకపునాది సంస్థ ఎగిరిపోయింది.

**2. ఆహాబు, యెజెబేలు సంస్థ :-** (1రాజులు 19-22 అధ్యా) అమ్మగారు యెజెబేలు అయ్యగారు ఆడంగివాడు (1రాజులు 21:25) సంస్థ అమ్మగారే నడిపిస్తుంది. ఈ సంస్థ 850 మంది అబద్ధ బోధకులను పోషిస్తుంది. ఇందులో 400 మంది అబద్ధ దర్శనాలు, అబద్ధ ప్రవచనాలు చెప్పడంలో ఆరితేరిన ఘనులు. సిద్కియా ఈ సంస్థకి సూపర్‌వైజర్. ఈ సంస్థ దయ్యమైన యెజెబేలు నీతిమంతుడైన నాబోతును చంపించింది, ప్రవక్తయైన మీకాయాను చెంప మీద కొట్టించి, యావె కొరకు రోషం కలిగిన ఏలియాను చంపుతానని బెదిరించింది. ప్రతీకారాత్మతో నింపబడిన యెహు ద్వారా చావుదెబ్బలు తిని పతనమయ్యింది ఈ సంస్థ.

**3. ఓబద్యా సంస్థ :-** (1రాజులు 18:4) పిరికివాడైన ఓబద్యా గుహకి 50 మంది చొప్పున 100 మందిని పోషిస్తున్నాడు. వీళ్ళు హాయిగా సంస్థలో తినేసి గుహల్లో దాకుంటున్నారు. యావె రోషంకలిగిన ఏలీయాతో వీరు సహకరించలేకపోతున్నారు

(1రాజులు 18:9,13,14) చావుకు భయపడేవాడు సువార్తకి పనికిరాడు. నిజమైన సువార్తికుడెవడూ చావుకు భయపడడు. (లూకా 14:26, అ॥కార్య 21:13)

**4. మీకా సంస్థ :-** (న్యాయాధి 17,18 అధ్యా) సం॥కు పదివెండిరూకలు, ఒక దుస్తుబట్టలు ఆహారమునకు లేవీయుడైన యాజకుడు సంస్థకి పాలేరుతనం చేయడాన్కి ఒప్పుకొని మీకా సంస్థలో చేరాడు. ఈ కిరాయి/కూలి బోధకుడు అతని సంస్థానాధిపతియైన మీకా, దానీయుల చేతిలో (న్యాయాధి 18:18-27) ఓడిపోయారు.

**5. సౌలు సంస్థ :-** (1సమూ 22:7-20) ఈ సంస్థ 85 మంది యావె యాజకులను చంపింది. దావీదుపై పగబట్టి ఈటె ఆడిస్తుంది. దోయెగు అనే ఎదోమీయుడు ఈ సంస్థకి సూపర్‌వైజరు. వీడే 85 మంది యాజకులను చంపాడు. వీడు కేవలం సంస్థలో పదవికోసం సంస్థలో భోగం అనుభవించడానికే సంస్థానాధిపతికి చాడీలు మోస్తున్నాడు. ఈ సంస్థానాధిపతి అతని కుమారులు యుద్ధంలో నరకబడ్డారు. సంస్థ షేపులు లేకుండాపోయింది.

**6. యరోబాము 2 సంస్థ :-** (ఆమోసు 7:10-17) ఈ సంస్థలో అమజ్యా అనే నకిలీ యాజకుడు ప్రవక్తయైన ఆమోసును ఎదిరిస్తున్నాడు, బెదిరిస్తున్నాడు. అయితే ప్రవక్తయైన ఆమోసు సంస్థకీ, సంస్థానాధిపతికీ, సంస్థలో కూలికి మొరుగుచున్న అమజ్యాకి బహుదీటుగా యావె వాక్యాన్ని చెప్పాడు. ఈ సంస్థ కూడా నాశనమే అయ్యింది.

శాస్త్రులు, పరిసయ్యులు, సద్దూకయ్యుల సంస్థలకి యషువ మెస్సీయ వ్యతిరేకి. వాళ్ళని ఎప్పుడూ మెస్సీయా వాక్యంతో బాధిస్తూనే ఉండేవాడు. సంస్థ అంటేనే దయ్యం: దానిలో దయ్యపుసిద్ధాంతాలు, మానవకట్టడలే కనిపిస్తాయి. గనుక పరిశుద్ధాత్మ ఉన్నవాడెవడూ సంస్థలలో ఉండలేడు, పైగా సంస్థలను ఖండించకమానడు. గిద్యోను సంస్థ (న్యాయాధి 8:24-28), కోరహు, దాతాను, అబీరాముల సంస్థ (సంఖ్యా 16:3-32), గెహాజీ సంస్థ (2రాజులు 5:22-27), ఆకాను సంస్థ (యెహోషువ 7:20) మొ॥గు సంస్థలే గదా! నేటి క్రైస్తవసంస్థలు? ఏ విధంగా చూసినా సంస్థలు పరలోకం వెళ్ళవు, వెళ్ళే వారిని వెళ్ళనివ్వవు. గనుకనే వాటిని విడిచి **“యషువ మెస్సీయ సమాజము”**నకు చేరుము. ఆయనే నిన్ను, నన్ను పరలోకం తీసుకువెళ్ళుఓవాడు. ఆయన సమాజము సత్యమునకు స్తంభమును ఆధారమునైయున్నది. 1తిమోతి 3:15, ఆయన యందే సత్యసంబంధులకు రక్షణ. నీకు ఆయన కావాలా? లేక సాతాను సంస్థలు కావాలా? నేడే నిర్ణయించుకొని వ్యాపారపు సంస్థలను వదిలి బయటకు వచ్చి విశ్వాసంతో ఆయన సేవను చేయుము.

**వివరములకు వ్రాయండి సంప్రదించండి :**

**A.O.T.L.E**

**మలికిపురం - 533 253, ఫోన్ : 08862-227613, సెల్ : 9908831613**